# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 111 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 11 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 111 11-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




భూమిలో వింత చప్పుడు: ప్రతి 26 సెకన్లకు ఓ ప్రకంపన.. అంతుచిక్కని మిస్టరీ!

2 లో..

# ఎంక్వైరీ..టెన్షన్!



- కాళేశ్వరంపై విజి'లెన్స్' ఫోకస్
- ప్రాజెక్టులో మరో ప్యాకేజీపై విచారణ
- అనంతగిరి రిజర్వాయర్ వివరాలపై ఈఈకి లేఖ
- ఇంజినీర్ల నుంచి ఏఈఈల దాకా విచారణలు
- కొండపోచమ్మసాగర్, దానికి ఎత్తిపోత పనులపై ఆరా
- బస్వాపూర్ రిజర్వాయర్‌పైన దర్యాప్తు మొదులు
- ఈఎన్సీతో సహా ఆరుగురు అధికారులకు పిలుపు
- పరిపాలన, సాంకేతిక అనుమతులు, ఒప్పందాలేంటి?
- బ్యాంకు గ్యారెంటీలు, ఎం బుక్కులు కావాలన్న విజిలెన్స్
- ఒక్కొక్క అధికారి, సిబ్బందితో వరుసబెట్టి విచారణలు
- మొత్తం 60 మందిని పిలిచి వివరాలు రాబడుతున్న అధికారులు విచారణ పేరుతో పనుల్లో పాల్గొన్న అధికారులపై ప్రెషర్

- తరువాయి 2లో..


## రాజ్యసభకు ఏకగ్రీవంగా
# ఎన్నికైన కమల్ హాసన్



తమిళనాడు : తమిళ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ తమిళనాడు నుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 6 స్థానాలకు గాను 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు డిఎంకే ప్రకటించింది. ఒక స్థానాన్ని మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించగా.. కమల్ ఆ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. పోటీ ఎవరూ లేకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే కమల్ హాసన్ తో పాటు మిగిలిన డీఎంకే సభ్యుల ఎన్నిక కూడా ఏకగ్రీవమైంది. కాగా రాజ్యసభలోకి కమల్ ఎంట్రీతో ఎంఎన్ఎం పార్టీకి మరింత రాజకీయ ప్రాధాన్యత పెరగనుంది. అలాగే తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపును తీసుకొచ్చే అవకాశం ఉంది. మరోవైపు పెద్దల సభలో తమిళ గళాన్ని మరింత గట్టిగా వినిపించేందుకు డిఎంకె, ఎంఎన్ఎం సిద్ధమవుతున్నాయి.

## ఏపీ పారిశ్రామిక ప్రగతికి
# ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం
- ఏపీ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి



అమరావతి జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో–ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో

- తరువాయి 2లో..

## ఖర్గే, రాహుల్ గాంధీలతో
# ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

**మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ**

**ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు**

**మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన**



హైదరాబాద్ జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు

- తరువాయి 2లో..

## యోగా డే రికార్డు కోసం
## ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!: నారా లోకేశ్

- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం
- 5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు
- ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష, అధికారులకు దిశానిర్దేశం
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. మేర యోగా ప్రదర్శన
- పౌరుల సౌకర్యార్థం భారీగా రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి
- రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపు

విశాఖపట్నం, జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- తరువాయి 2లో..






## రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై
# దాడులు అప్రజాస్వామికం: జగన్

**కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం**

**మహిళల గౌరవం పేరుతో టీడీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ**

**చంద్రబాబు, బాలకృష్ణ గత వ్యాఖ్యలను గుర్తుచేసిన జగన్**

**హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు యత్నం అంటూ విమర్శలు**

అమరావతి జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు

- తరువాయి 2లో..

## పల్లా శ్రీనివాసరావుకు
# మంత్రి నారా లోకేశ్ పరామర్శ

**దివంగత మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకు మంత్రి లోకేశ్ నివాళి**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన లోకేశ్**

**సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి**

**విశాఖ-2 అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడిన మంత్రి**

**పల్లా శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

విశాఖపట్నం, జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా

- తరువాయి 2లో..





## కొమ్మినేని శ్రీనివాసరావుకు
# 14 రోజుల రిమాండ్

**సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్**

**అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్ట్**

**సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ఇవాళ మంగళగిరి కోర్టులో హాజరుపరిచిన వైనం**

**గుంటూరు జిల్లా జైలుకు తరలించిన అధికారులు**

అమరావతి జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి ప్రమాదం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదకొండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అట్టహాసపు సంబరాలు, ప్రచారార్భాటం సాగిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జమ్మూకాశ్మీర్ రియాసిలో చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభిస్తూ దేశ అభివృద్ధికి ప్రతీకగా జాతీయ జెండా పట్టుకొని మరీ వక్కాణించారు. బిజెపి శ్రేణులు ఊరూ వాడా వికసిత భారత్ పొలి కేకలు లంకించుకున్నాయి. బిజెపి 2014లో అధికారపీఠమెక్కగా ఈ పదకొండేళ్లల్లో దేశ సగటు మనిషి బతుకు ఎంత మెరుగ్గా ఉందనే ప్రశ్న తలెత్తుతుంది. మోడీ పాలనలోకొచ్చినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదవ స్థానంలో ఉండగా మూడవ స్థానానికి చేరేందుకు దూసుకెళుతున్నామంటోంది బిజెపి. వాస్తవంగా ఆ పరిస్థితి ఉందా? వార్షిక వృద్ధి రేటు కొన్నేళ్లపాటు పది శాతం ఉండాలి. గతేడాది 6.5 శాతం కూడా లేదు. ఇంకా తక్కువేనని రేటింగ్ సంస్థలు చెబుతున్నాయి. కోవిడ్ అనంతరం పుంజుకోవాల్సిన వృద్ధి అప్పటికంటే దిగజారింది. అలాంటప్పుడు మూడవ ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యం? జనాభాలో చైనాను భారత్ దాటిపోయింది. ప్రపంచబ్యాంక్ తన పేదరిక కొలమానాలను సర్దుబాటు చేసుకున్నాక కూడా మన దేశంలో 40 కోట్ల మంది పేద, మధ్యస్త ఆదాయం కలిగిన వారున్నారని అంచనా వేసింది. ఇప్పటికీ ప్రభుత్వం 80 కోట్ల మందికి ఆహార భద్రతా చట్టం కింద సబ్సిడీపై ఆహార ధాన్యాలు అందిస్తోంది. అయినా ఆకలి సూచిలో మన దేశం చిట్టచివరన కునారిల్లుతోంది. ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు కాకుండా నిజమైన వికసిత భారత్ అసాధ్యం.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను భుజానికెత్తుకున్న ఫలితంగా ఆర్థిక అసమానతలు ఆందోళనకర స్థాయికి చేరాయని ఈ కాలంలో శతకోటీశ్వరుల సంఖ్య, వారి చేతుల్లో పోగుపడిన సంపదే తెలుపుతుంది. 2022-23 ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం దేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 22.6 శాతం ఆదాయాలు, 40.1 శాతం జాతి సంపద కేంద్రీకృతమైంది. ఫోర్బ్స్ జాబితాలో 2014 నాటికి భారతీయ శతకోటీశ్వర్లు వంద మంది ఉంటే, 2024 నాటికి ఆ సంఖ్య 200కి చేరుకుంది. ప్రపంచంలోనే తీవ్ర ఆర్థిక అసమానతలు కలిగిన దేశంగా మోడీ జమానాలో ఖ్యాతికెక్కింది! కార్పొరేట్ల దోపిడీకి ప్రభుత్వం అన్ని విధాలా పని చేస్తున్నందునే వారి సంపద పోగుబడుతోంది. కార్మిక చట్టాల రద్దు, దొడ్డిదారిన నల్ల వ్యవసాయ చట్టాలు, భూములు, అటవీ, సహజవనరుల ధారాదత్తం, బ్యాంకు రుణాల రద్దు, పన్ను రాయితీలు, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు దోచిపెడతాయి. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి తదితరాలు ప్రజలపై మోడీ ప్రభుత్వం సాగించిన దుర్మార్గపు దాడులు. నిత్యావసరాలు సహా అన్నింటి ధరలూ పెరిగాయి. పారిశ్రామిక, తయారీ రంగాలు కుదేలయ్యాయి. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. నిరుద్యోగం కొత్త రికార్డులు బద్దలు కొడుతోంది. వ్యవసాయ సంక్షోభానికి సంకేతం లక్ష మంది రైతుల, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు. ఇదీ బిజెపి పాలన సాధించిన ఘనత!

ఈ కాలంలో హిందూ మతోన్మాద చర్యలకు కొదవే లేదు. జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370 ఆర్టికల్ రద్దు, సిఎఎ, బిజెపి రాష్ట్రాల్లో ఏకరూప పౌరస్మృతి, అయోధ్యలో రామాలయ నిర్మాణం, గోరక్షణ పేరిట మూకదాడులు, మసీదుల కింద ఆలయాల అన్వేషణకు సర్వేలు, మత క్రతువుల పేరిట అల్లర్లు%ొ% చెప్పుకుంటూ పోతే సంఫ్ పరివార్ ఆధ్వర్యంలో బిజెపి మద్దతుతో ముస్లిం మైనార్టీలు, క్రైస్తవుల లక్ష్యంగానే ఇవన్నీ సాగాయి. తెగల మధ్య ఘర్షణలతో మణిపూర్ రగులుతూనే ఉంది. సనాతనధర్మం పేరిట దళితులు, ఆదివాసీలు, మహిళలు, ఇతర అణగారిన తరగతులపై దాడులు ఉండనే ఉన్నాయి. రాష్ట్రాల హక్కులను హరించే, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలు, ప్రణాళికా సంఘం రద్దు, ఎన్నికైన ప్రభుత్వాలపై గవర్నర్ల వేధింపులు నిత్యం చూస్తున్నాం. ప్రతిపక్షాలపై సిబిఐ, ఇడి ప్రయోగం, అక్రమ కేసులు, అరెస్టులకు హద్దుపద్దు లేదు. న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్‌లను బలహీనపర్చే చర్యలు, చివరికి పార్లమెంట్‌ను సైతం హైజాక్ చేస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా పరిణమించాయి. బిజెపి పాలనలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, పునాదులపై ఉద్దేశపూర్వక దాడి ఎక్కుపెట్టబడింది. దేశంలో నయా ఫాసిస్టు ధోరణులు వ్యక్తమవుతున్నాయి. లౌకిక, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు అప్రమత్తం కావాల్సిన సమయం.

## భూమిలో వింత చప్పుడు: ప్రతి 26 సెకన్లకు ఓ ప్రకంపన.. అంతుచిక్కని మిస్టరీ!

- ప్రతి 26 సెకన్లకు భూమిలో ఓ రహస్య ప్రకంపన నమోదు
- 1960లలో తొలిసారిగా గుర్తించిన శాస్త్రవేత్తలు
- పశ్చిమ ఆఫ్రికాలోని గినియా సింధుశాఖ దీనికి కేంద్రంగా అనుమానం
- సముద్రపు అలలు లేదా అగ్నిపర్వతాల చర్యలే కారణమని భావన
- "భూమి గుండెచప్పుడు"గా పిలుస్తున్న ఈ ప్రకంపనపై కొనసాగుతున్న పరిశోధనలు



ఇప్పటికీ వీడని మిస్టరీగా మిగిలిపోయిన భూమి స్పందన మన భూమి అంతర్భాగంలో ఓ వింత ప్రకంపన శాస్త్రవేత్తలను దశాబ్దాలుగా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది ఎంత బలహీనంగా ఉంటుందంటే, మానవులకు దీని ప్రభావం తెలియదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత సున్నితమైన భూకంపాలను నమోదు చేసే సీస్మోమీటర్లు (భూకంపమాపకాలు) మాత్రం ప్రతి 26 సెకన్లకు ఒకసారి క్రమం తప్పకుండా ఈ సూక్ష్మ ప్రకంపనను రికార్డు చేస్తున్నాయి. శాస్త్రవేత్తలు దీన్ని సరదాగా "భూమి గుండెచప్పుడు" అని పిలుస్తున్నారు. ఈ వింత శబ్దాలను మొదటిసారిగా 1960వ దశకంలో భూభౌతిక శాస్త్రవేత్త జాక్ ఆలివర్ గుర్తించారు. అప్పట్లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో, ఈ ప్రకంపనలకు మూలం హిందూ మహాసముద్రంలోని అట్లాంటిక్ ప్రాంతంలో ఉందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రత్యేక సమయాల్లో ఈ ప్రకంపనల తీవ్రత పెరుగుతుందని కూడా ఆయన కనుగొన్నారు. ఆ తర్వాత చాలా సంవత్సరాలకు, అంటే 2005లో కొలరాడో విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకుడు మైక్ రిట్జ్‌వోలర్ నేతృత్వంలోని బృందం మరింత ఆధునిక పరికరాలను ఉపయోగించి ఈ ప్రకంపనలను ధ్రువీకరించింది. దీని మూలం పశ్చిమ ఆఫ్రికా తీరంలోని గినియా సింధుశాఖ ప్రాంతంలో, ప్రత్యేకించి బైట్ ఆఫ్ బోనీ వద్ద ఉందని వారు స్పష్టం చేశారు. "మేము ఏదో వింతైన, స్థిరమైన, నిరంతరమైన ప్రక్రియను గమనించాం" అని రిట్జ్‌వోలర్ ఆ సమయంలో తెలిపారు. సాధారణ భూకంపాల మాదిరిగా కాకుండా, ఇది చాలా క్రమబద్ధంగా ఉండటం శాస్త్రవేత్తలను అమితంగా ఆకర్షించింది. ఈ 26 సెకన్ల విరామంతో వచ్చే స్పందనకు కచ్చితమైన కారణం ఏమిటనేది ఇప్పటికీ పూర్తిస్థాయిలో తెలియరాలేదు. అయినప్పటికీ, శాస్త్రవేత్తలు కొన్ని ప్రధాన సిద్ధాంతాలను ప్రతిపాదించారు: సముద్రపు అలల ప్రభావం: బలమైన సముద్రపు అలలు తీరప్రాంతాలను లేదా సముద్ర గర్భాన్ని ఢీకొట్టినప్పుడు, అవి భూమి పొరలలో ఒత్తిడి తరంగాలను సృష్టిస్తాయని భావిస్తున్నారు. ఈ సూక్ష్మ ప్రకంపనలే ఈ 26 సెకన్ల లయకు కారణం కావచ్చనేది ప్రధాన పరికల్పన. గినియా సింధుశాఖలో సముద్రపు అలలు సముద్రగర్భంతో చర్య జరపడం వల్లే ఈ సంకేతం ఉత్పత్తి అవుతుండవచ్చని చాలామంది శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అగ్నిపర్వతాల చర్యలు: సముద్రగర్భంలోని అగ్నిపర్వతాల కార్యకలాపాలు లేదా భూమి యొక్క టెక్టోనిక్ ప్లేట్ల కదలికలు కూడా ఈ ఆవర్తన శక్తి విడుదలకు కారణం కావచ్చనేది మరో సిద్ధాంతం. 2013లో చైనాకు చెందిన కొందరు పరిశోధకులు, గినియా సింధుశాఖలోని సావో టోమే అనే అగ్నిపర్వత ద్వీపం ఈ ప్రకంపనలకు కేంద్రంగా ఉండవచ్చని సూచించారు. ఈ "భూమి గుండెచప్పుడు" కేవలం శాస్త్రవేత్తల కుతూహలాన్ని రేకెత్తించే అంశం మాత్రమే కాదు. మన గ్రహం యొక్క సంక్లిష్టమైన అంతర్గత వ్యవస్థలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక ముఖ్యమైన మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ సూక్ష్మ ప్రకంపనలను అధ్యయనం చేయడం ద్వారా సముద్రాలు, టెక్టోనిక్ ప్లేట్లు, భూమి అంతర్భాగాలు ఎలా పరస్పరం చర్య జరుపుకుంటాయో శాస్త్రవేత్తలు మరింత లోతుగా తెలుసుకోవచ్చు. భవిష్యత్తులో భూకంపాలను గుర్తించడం, వాటిని అంచనా వేయడంలో కూడా ఇది కొంతవరకు సహాయపడగలదని ఆశిస్తున్నారు. అయితే, దశాబ్దాలుగా పరిశోధనలు సాగుతున్నప్పటికీ, ఈ 26 సెకన్ల విరామంతో వచ్చే స్పందన వెనుక ఉన్న అసలు కారణం ఇప్పటికీ ఒక రహస్యంగానే మిగిలిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, భవిష్యత్ పరిశోధనలు ఈ నిగూఢమైన "భూమి గుండెచప్పుడు" వెనుక ఉన్న మిస్టరీని ఛేదిస్తాయని శాస్త్రవేత్తలు దృఢమైన ఆశాభావంతో ఉన్నారు.

## ఎంక్వైరీ..టెన్షన్!

హైదరాబాద్ జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మరో ప్యాకేజీపై విజిలెన్స్ విచారణ చేపట్టింది. నాలుగో లింక్‌లోని రెండో ప్యాకేజీగా జరిగిన అనంతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే వివరాలను వెంటనే అందజేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు లేఖ రాశారు. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు సంబంధించి ఇటీవలే విచారణ ప్రారంభం కాగా, ఇప్పుడు మరో ప్యాకేజీపై విజిలెన్స్ దర్యాప్తు ప్రారంభించడం నీటి పారుదల శాఖలో సంచలనంగా మారింది. ఒక్కో ప్యాకేజీలో 60 మందికి పైగా ఇంజినీర్లు విచారణకు హాజరు కావాల్సి వస్తోంది. ఒక ప్యాకేజీలో విచారణ ఎదుర్కొన్న వారిలో అత్యధికులు ఇంకో ప్యాకేజీలో కూడా ఉంటున్నారు.

**వరదకాలువ, మిడ్‌మానేరుపైనా ఫిర్యాదులు..**

ఇటీవల కొండపోచమ్మసాగర్‌పైన, ఈ రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోసే పనులపైన, బస్వాపూర్ రిజర్వాయర్‌పైన విజిలెన్స్ దర్యాప్తు చేపట్టింది. కొండపోచమ్మ పనులపై 8 రోజులపాటు నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, డిజైన్స్, రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ ఇలా వివిధ విభాగాలకు సంబంధించి ఉన్నత స్థాయి ఇంజినీర్ల నుంచి ఏఈఈల వరకు 60 మందికి పైగా ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. మరోవైపు కాళేశ్వరంతో సంబంధం లేని, వరద కాలువలో భాగంగా నిర్మించిన మిడ్‌మానేరుపై 2021లోనే ఫిర్యాదు వచ్చింది. అయితే.. విచారణ చేపట్టలేదు. ఇటీవల విజిలెన్స్ విచారణ మొదలుపెట్టింది. ఇందులో ఈఎన్సీతో సహా ఆరుగురిని విచారణకు పిలిచారు. మిడ్‌మానేరుకు సంబంధించి ఈఎన్సీ జనరల్ అనిల్‌కుమార్ సోమవారం విజిలెన్స్ విచారణకు హాజరైనట్లు తెలిసింది.

**ఉన్నతాధికారుల తనిఖీ నివేదికలు**

కాళేశ్వరం ఎత్తిపోతల నాలుగో లింకులోని అనంతగిరి రిజర్వాయర్ నుంచి సిద్దిపేట జిల్లాలోని చిన్నగుండవల్లి వద్ద గల సిస్టర్న్ వరకు చేసిన పనులకు సంబంధించి ప్యాకేజీ రికార్డులన్నీ అందజేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాంతీయ అధికారి సిద్దిపేటలోని ఇరిగేషన్ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు లేఖ రాశారు. ఈ నెల 5వ తేదీన లేఖ రాసి వారంలోగా రికార్డులన్నీ అందజేయాలని కోరారు. జరిగిన పని, అయిన వ్యయం గురించి సమగ్ర వివరాలు అందజేయాలని, పరిపాలన, సాంకేతిక అనుమతులు, ఒప్పందం, అనుబంధ ఒప్పందాలు, బ్యాంకు గ్యారంటీలు, ఎం.బుక్కులు, డిజైన్లు, గ్రామాల వారీగా భూసేకరణ వివరాలు, నాణ్యతా రిపోర్టులు, ఉన్నతాధికారుల తనిఖీ నివేదికలు ఇలా మొత్తం 15 అంశాలపై నివేదికలు కోరారు.

**ఇన్‌చార్జిగా ఉన్న ఈఈపైనే విచారణ..**

ప్రస్తుతం లేఖ అందుకొన్న ఈఈని విజిలెన్స్‌లో నియమించాలని నీటిపారుదల శాఖ సిఫార్సు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం విజిలెన్స్‌లో ఈఈగా ఉన్న ప్రసాద్‌ను మార్చి కొత్త ఈఈను నియమించాలని నీటిపారుదల శాఖ నిర్ణయించారు. కానీ, ఇప్పుడు అదే ఈఈ ఇన్‌చార్జిగా ఉన్న ప్యాకేజీపై విచారణకు విజిలెన్స్ రంగంలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది.

## ఏపీ పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..

కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

## ఖర్గే, రాహుల్ గాంధీలతో ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

సమాచారం. ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

## యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!: నారా లోకేశ్

హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

**పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు**

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

**అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ**

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరీంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం: జగన్

ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు. "మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు. తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు. "కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు" అని జగన్ విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.


## పల్లా శ్రీనివాసరావుకు మంత్రి నారా లోకేశ్ పరామర్శ

లోకేశ్ మంగళవారం విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఇటీవల కన్నుమూసిన మాజీ శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. వివరాల్లోకి వెళితే, మంత్రి నారా లోకేశ్ నేరుగా విశాఖ సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లారు. అక్కడ పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. పల్లా సింహాచలం గారు మంచికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. విశాఖ-2 నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఆయన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నానని తెలిపారు. పల్లా సింహాచలం గారి మృతి పట్ల తాను తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఫొటోలను పంచుకున్నారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

సంగతి తెలిసిందే. ఆయనను ఇవాళ గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

# గవర్నర్‌ను ఆర్సీబీ విజయోత్సవాలకు ముఖ్యమంత్రే ఆహ్వానించారు: రాజ్‌భవన్




**బెంగళూరు : ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఇప్పుడు గవర్నర్‌-సీఎంల మధ్య వివాదంగా మారుతోంది. విధాన్ సౌధలో జరిగిన కార్యక్రమాన్ని తాము ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించిన నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకొంది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్‌ను స్వయంగా ముఖ్యమంత్రే అధికారికంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ ప్రకటించింది.**

తొలుత ఆర్సీబీ బృందానికి రాజ్‌భవన్‌లో ఆతిథ్యం ఇవ్వాలని భావించారు. ఈ అంశంపై గవర్నర్ కార్యాలయం రాష్ట్ర చీఫ్ సెక్రటరీని సంప్రదించి ఈ కార్యక్రమాన్ని సమన్వయపర్చాలని కోరింది. కానీ, దానికి బదులు రాష్ట్ర ప్రభుత్వమే విధాన సౌధాలో నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఎస్ వెల్లడించారు. "విధాన సౌధలో నిర్వహించే ఆర్సీబీ ఆటగాళ్ల అభినందన కార్యక్రమంలో పాల్గొనాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి అధికారికంగా ఆహ్వానించారు" అని రాజ్‌భవన్ ఓ ప్రకటనలో పేర్కొంది.

ఈ వ్యవహారంపై కర్ణాటక ప్రభుత్వం ఆచితూచి స్పందిస్తోంది. తొక్కిసలాట చిన్నస్వామి మైదానం వద్ద చోటుచేసుకొందని.. అంతేగానీ, విధానసౌధ వద్ద కార్యక్రమం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని చెబుతోంది. ఈ విషాదాన్ని రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు వాడుకొంటున్నాయని ఆరోపించింది. "మా ప్రభుత్వం ఈ తొక్కిసలాట కేసును తీవ్రంగా పరిగణిస్తోంది" అని ఇటీవల సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి తాను కేవలం ఆహ్వానితుడిని మాత్రమేనని, రెండు గంటలు ఆలస్యంగా తనకు తొక్కిసలాట సమాచారం అందినట్లు ముఖ్యమంత్రి పోలీసుల సస్పెన్షన్‌ను సమర్థించుకునేలా చెప్పుకొచ్చారు. ఇక విధాన సౌధలో వేడుకకు క్రికెట్ వర్గాల నుంచి ఆహ్వానం వచ్చిందని.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాదని పేర్కొన్నారు. తనను మైదానం వద్ద కార్యక్రమానికి ఆహ్వానించలేదన్నారు.

ఆర్సీబీ కార్యక్రమానికి ముందే సిబ్బంది, పరిపాలన సంస్కరణల కార్యదర్శి జి.సత్యవతితో సహా పలువురు ఉన్నతాధికారులకు అసెంబ్లీ భద్రతను చూసే డీసీపీ ఎంఎన్ కరిబసవన గౌడ ఓ లేఖ రాశారు. అందులో 'ఆ క్రికెట్ జట్టుకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. విధానసౌధలో కార్యక్రమం నిర్వహిస్తే.. లక్షలాది మంది అభిమానులు వచ్చే అవకాశం ఉంది. సిబ్బంది కొరత కారణంగా వారిని నియంత్రించడం కష్టం' అని ఆ లేఖలో పేర్కొన్నారు. స్టేడియంలోకి వచ్చేందుకు జారీ చేస్తున్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో ఎంట్రీ పాస్‌లను కూడా నిలిపివేయాలని ఆయన కోరారు. కానీ, ఆర్సీబీ కార్యక్రమం నిర్వహించడం గమనార్హం.

# భారత అంతరిక్ష చరిత్రలో శుభాంశు కొత్త అధ్యాయం లిఖించాలి: ఐఏఎఫ్



**బెంగళూరు : భారత వింగ్ కమాండర్ రాకేష్ శర్మ 1984లో అంతరిక్షంలోకి వెళ్లిన దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. బుధవారం సాయంత్రం 5:30 గంటల (భారత కాలమానం ప్రకారం)కు ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుభాంశుతో వీడియో కాల్‌లో మాట్లాడారు. అంతరిక్ష యాత్ర సురక్షితంగా, విజయవంతంగా పూర్తికావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.**

భారత అంతరిక్ష చరిత్రలో శుభాంశు కొత్త అధ్యాయం లిఖించాలని ఆకాంక్షించారు. ఎయిర్ చీఫ్ మార్షల్.. శుభాంశుతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న దృశ్యాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. రోదసియాత్రకు సిద్ధమవుతున్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు, అతడి బృందానికి శుభాకాంక్షలు తెలిపింది.

యాక్సియం-4 మిషన్ కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి ఆయన మంగళవారం నింగిలోకి పయనం కావాల్సిఉంది. స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వీరు రోదసిలోకి వెళుతున్న సంగతి తెలిసిందే. అయితే అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఉన్న ఫ్లోరిడా ప్రాంతంలో వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో దీనిని బుధవారానికి వాయిదా వేశారు. అప్పుడూ కుదరకపోతే ప్రత్యామ్నాయ అవకాశం గురువారం సాయంత్రం 5:07 గంటలకు వీరి ప్రయాణం ఉంటుందని స్పేస్‌ఎక్స్ సంస్థ పేర్కొంది. భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం.. అక్కడే 14 రోజుల పాటు బస చేస్తుంది. భారరహిత స్థితిలో అనేక ప్రయోగాలు నిర్వహిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో ముచ్చటించనుంది.

# ఆస్ట్రియాలోని స్కూల్‌లో విద్యార్థి కాల్పులు.. 11మంది మృతి!




**ఆస్ట్రియా : ఆస్ట్రియాలోని ఓ పాఠశాలలో కాల్పులు కలకలం సృష్టించాయి. పాఠశాలలోకి చొరబడిన ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో దాదాపు 11మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆస్ట్రియా అంతర్గత వ్యవహారాలశాఖ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆస్ట్రియాలోని గ్రాజ్ నగరంలోని ఓ పాఠశాలలో మంగళవారం ఉదయం ఓ విద్యార్థి చొరబడి రెండు తరగతుల్లో విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డాడు. దీంతో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 30కి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు.**

అతడిని వారించడానికి ప్రయత్నించిన మహిళా ఉపాధ్యాయురాలిపై పలుమార్లు కాల్పులు జరపడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నామన్నారు. అనంతరం తనను తాను కాల్చుకొని మరణించాడని..అతడి మృతదేహం పాఠశాలలోని బాత్రూంలో లభ్యమయ్యిందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పాఠశాల వద్ద భద్రతా దళాలు మోహరించాయి. 2015 జూన్‌లో గ్రాజ్ ప్రాంతంలో ఇదే తరహాలో జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అది జరిగి పదేళ్లు అవుతుండడంతో దానికి గుర్తుగా విద్యార్థి ఈ కాల్పులకు తెగబడి ఉంటాడని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఉక్రెయిన్‌పై మరో దాడి..

## 315 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



**రష్యా: ఉక్రెయిన్‌పై రష్యా వరుస డ్రోన్ దాడులతో విరుచుకుపడుతోంది. ఇన్నాళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో భీకర దాడులు చేస్తోంది. రాత్రి వేళ ఉక్రెయిన్‌పై 315 షాహెద్ డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 34 మంది తీవ్రంగా గాయపడినట్లు కీవ్ వాయుసేనను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.**

315 డ్రోన్‌లతో పాటు ఉత్తర కొరియాకు చెందిన కేఎన్-23 బాలిస్టిక్ క్షిపణులు, ఐదు ఇస్కాండర్-కె క్రూయిజ్‌లను ప్రయోగించింది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌ను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించింది. 213 డ్రోన్లు, ఏడు క్షిపణులను నేల కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. రాడార్స్ నుంచి 64 డ్రోన్లు అదృశ్యం అయినట్లు మీడియా పేర్కొంది. రష్యా దాడులతో దక్షిణ నగరంలో ఉన్న ప్రసూతి ఆస్పత్రి, వైద్య పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

కాగా.. 479 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా.. మరోసారి భీకర దాడులు నిర్వహించింది. ఇటీవల జరిగిన దాడిలో 20 క్షిపణులను ప్రయోగించిందని.. మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్లు కీవ్ వాయుసేన వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణులను మార్గమధ్యలోనే తమ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్లు వెల్లడించింది.

# కళ్లు చెమ్మగిల్లాయి..: ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్** : జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్- కట్‌ఢా మార్గంలో ఇటీవల ప్రారంభమైన వందేభారత్ రైల్లో నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా ప్రయాణించారు. ఎట్టకేలకు దేశ రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ మొత్తం అనుసంధానం కావడాన్ని చూసి తన కళ్లు చెమ్మగిల్లాయన్నారు. జులైలో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రకు వచ్చే భక్తులు ఈ రైలు సదుపాయాన్ని వినియోగించుకునే అవకాశం ఉందని, దాంతో వైష్ణోదేవీ ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. "దేశ రైల్వే నెట్‌వర్క్‌తో ఎట్టకేలకు కశ్మీర్ అనుసంధానం కావడం చూసి నా హృదయం ఉప్పొంగి పోయింది. నా కళ్లు చెమ్మగిల్లాయి. దీన్ని సాకారం చేసిన ఇంజినీర్లు, కార్మికులను అభినందిస్తున్నా" అని ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్మూ నుంచి కట్‌ఢా వరకు రైలు ప్రయాణం మంచి అనుభూతి కలిగించిందని, అంజీ వంతెనతోపాటు సొరంగాల గుండా ప్రయాణం నిజంగా అద్భుతంగా ఉందన్నారు. ఇది చిరకాలం నిలిచిపోయే అనుభవమన్నారు. ఇది ప్రజలు సాధించిన విజయమని, ఈ రైలు సర్వీసులతో ప్రయాణం మరింత సులభతరం కానుందని ఎన్‌సీ చీఫ్ పేర్కొన్నారు. స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం పెరగడంతోపాటు ఇరు ప్రాంతాల మధ్య స్నేహబంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇదిలాఉంటే, జమ్మూకశ్మీర్‌లోని కట్‌ఢా, శ్రీనగర్ పట్టణాల మధ్య వందేభారత్ రైలు సేవలను ప్రధాని మోదీ జూన్ 6న ప్రారంభించారు. జమ్మూ ప్రాంతాన్ని కశ్మీర్‌తో కలిపే తొలి రైలు కూడా ఇదే కావడం విశేషం. ఉదంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింకు ప్రాజెక్టులో భాగంగా దీన్ని పూర్తిచేశారు.



## అమెరికాలో మెల్లగా ఇతర ప్రాంతాలకు

# 'యాంటీ ఐస్' ఆందోళనలు..!



**అమెరికా : అమెరికాలో ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ అధికారుల చర్యలకు వ్యతిరేకంగా లాస్ ఏంజెలెస్‌లో మొదలైన ఆందోళనలు మెల్లగా ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, సియాటెల్, డల్లాస్, లూయిస్‌విల్లే, శాన్ ఆంటోనియో, షికాగో తదితర ప్రదేశాల్లో ఆందోళనలు చోటుచేసుకొన్నట్లు సీఎన్ఎన్, టైమ్స్ మ్యాగ్జైన్ పేర్కొన్నాయి. శాన్ ఫ్రాన్సిస్కోలో 150 మందిని అరెస్టు చేయగా.. న్యూయార్క్‌లో కూడా పలువురిని అదుపులోకి తీసుకొన్నట్లు పేర్కొన్నాయి.**

శాన్ ఫ్రాన్సిస్కో సివిక్ సెంటర్ వద్ద సోమవారం రాత్రి వేల మంది ప్రదర్శన నిర్వహించారు. వారు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్‌ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.

### అరెస్టులతోనే అసలు సమస్య..

రోజుకు కనీసం 3,000 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకోవాలంటూ ట్రంప్ కార్యవర్గం ఇటీవల ఆదేశాలు జారీ చేయడంతో ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం లాస్ ఏంజెలెస్ నగరంలో లాటిన్ ప్రజలు అత్యధికంగా ఉండే ప్రదేశాల్లో ఐసీఈ అధికారులు దాడులు మొదలుపెట్టారు. ఇక్కడ దక్షిణ లాస్ ఏంజెలెస్‌లో దాదాపు 82శాతం మంది హిస్పానిక్ ప్రజలే ఉంటారు. అక్కడ జరిగిన ఒక్క ఆపరేషన్‌లోనే 44 మంది అక్రమ వలసదారులను ఐసీఈ అధికారులు అరెస్టు చేశారు. ఇక గ్రేటర్ లాస్ ఏంజెలెస్‌లో జరిగిన కార్యక్రమంలో డజన్ల కొద్దీ అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకొన్నట్లు అధికారులు ఎక్స్‌లో పోస్టు చేశారు.

నాటి నుంచి లాస్ ఏంజెలెస్, పారామౌంట్, కాంప్టన్ ప్రాంతాల్లో యాంటీ ఐస్ ఆందోళనలు మొదలయ్యాయి. డెటెన్షన్ సెంటర్ వద్ద ఆందోళనకారులు గుమిగూడారు. అదే సమయంలో ట్రంప్ 2,000 మంది నేషనల్ గార్డ్‌లను మోహరిస్తానని ప్రకటించడం.. సమస్యను మరింత తీవ్రం చేసింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ నేషనల్ గార్డ్స్ అవసరం లేదని తేల్చిచెప్పారు. కానీ, ట్రంప్ వినలేదు. తాజాగా 700 మంది మెరైన్లు, అదనంగా మరో 2,000 మంది నేషనల్ గార్డ్‌లను కూడా మోహరించాలని నిర్ణయించారు.

వాస్తవానికి అమెరికాలో నేషనల్ గార్డ్ అనేది ఓ హైబ్రీడ్ విభాగం. ఇది రాష్ట్ర, ఫెడరల్ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది. గవర్నర్ ఆదేశాలతో రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్స్‌ను రంగంలోకి దించుతారు. కానీ, ఈసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనకున్న అరుదైన అధికారాలను వినియోగించి వీరిని లాస్ ఏంజెలెస్‌లో మోహరించారు. 1965 తర్వాత ఇలా జరగడం ఇదే తొలిసారి.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
బుధవారం 11 జూన్ 2025

# మహిళలను కించపరుస్తున్న సాక్షి మీడియాను రద్దు చేయాలంటూ తెలుగు మహిళలు ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్థంభం సెంటర్ లో ధర్నా చేపట్టారు























**అమలాపురం, జూన్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహిళలను కించపరుస్తున్న సాక్షి మీడియాను రద్దు చేయాలంటూ తెలుగు మహిళలు ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్థంభం సెంటర్ లో ధర్నా చేపట్టారు.రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారి ఇంటి వద్ద నుండి గడియారం స్తంభం సెంటర్ వరకు మహిళలను కించపరిచిన సాక్షి మీడియాని రద్దు చేయాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు గారు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు గారు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్ష్యులు తిక్కిరెడ్డి నేతాజీ గారు, మాజీ జడ్పీటీసీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి గారు, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్ష్యులు చొల్లంగి సాయిబాబు గారు, దేవరపల్లి వీరేష్ కుమార్ గారు,మాజీ అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్ష్యులు మల్లుల పొల్లయ్య గారు,నల్లా స్వామి గారు, మాకిరెడ్డి పూర్ణిమ గారు, గెల్లా మీనాకుమారి గారు, పెనుమాల సునీత గారు, మాడ మాధవి గారు,సత్యవాణి గారు,నడింపల్లి ఉదయబాబు గారు, నల్లా మల్లిబాబు గారు, నల్లా చిట్టి గారు, పుల్లయ్య నాయుడు గారు,నందుల దొరబాబు గారు, పెద్దిరెడ్డి రాము గారు,నల్లా సుబ్బారావు గారు, ఆవుపాటి గోపాల్ గారు, చీకట్ల యేసు గారు, రాజులపూడి భీముడు గారు, కామన రాజు గారు, మంద గెద్దయ్య గారు, మార్గని శ్రీను గారు, కొల్లు విష్ణుమూర్తి గారు సాంబ గారు, కంఠంశెట్టి శ్రీనివాస్ గారు, నామడి తారక్ గారు, బుడితి రాజు గారు మరియు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల



**పోలవరం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

పోలవరం మండలంలో మంగళవారం ఉదయం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలోని ఎగువ, దిగువ కాఫర్ డ్యాం, గ్యాప్ వన్ డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాం, టీవాటరింగ్ వంటి కీలక ప్రాంతాలను పరిశీలించారు. ప్రాజెక్ట్ పురోగతి గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో తలెత్తుతున్న సమస్యలపై సమీక్ష నిర్వహించి, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఏజెన్సీ లతో సమీక్ష జరపనున్నారు. మూడు కట్టర్లతో డయాఫ్రమ్ వాల్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వర్షాకాలంలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. ఎగువ కాపర్ డ్యాము బలోపేతం చేయడానికి బట్రస్ డ్యాం పనులు దాదాపు పూర్తయ్యాయి. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా చేస్తాయి.

## అమలాపురం మున్సిపల్‌కమిషనర్‌గా నిర్మల్ కుమార్



**అమలాపురం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

అమలాపురం మున్సిపల్ కమిషనర్‌గా వడాలశెట్టి నిర్మల్ కుమార్ నియమితులయ్యారు.ప్రస్తుతం అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిర్మల్ కుమార్ అమలాపురం మున్సిపల్ కమీషనర్ గా బదిలీపై వచ్చారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో విధులు నిర్వహించిన నిర్మల్ కుమార్ తాడేపల్లి, బాపట్లలలో మున్సిపల్ కమిషనర్‌గా పని చేశారు. ఆ తరువాత అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సిఓఓగా విధులు నిర్వహించారు. ఇప్పుడు అమలాపురం పట్టణానికి బదిలీపై వచ్చారు

## బాధిత కుటుంబాలకు న్యాయం ఆలస్యం



**పోలవరం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా వీఆర్ పురం మండలం రామవరం గ్రామానికి చెందిన నిర్వాసితులు 266 భూసేకరణ బాధిత కుటుంబాల్లో 104 కుటుంబాల పరిహారాలు పెండింగ్లో ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడుకు 13 మంది వినతిపత్రం సమర్పించారు. అధికారుల నిర్లక్ష్యంతో తమకు న్యాయం ఆలస్యం అవుతోందని బాధితులు వాపోయారు. పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు..

## కొత్తపేటలో మహిళల నిరసన ర్యాలీ





**కొత్తపేట, జూన్ 10, (తెలుగు రాష్ట్రం విలేకరి):**

రాజధాని అమరావతిని, మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన మీడియా సంస్థ, మీడియా ప్రతినిధులపైనా చర్యలు తీసుకోవాలని కోరుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో మంగళవారం మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ రోడ్డు, మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ కు చేరుకుని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. మహిళలను కించపరిచిన వారిని సమర్థిస్తున్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకుని క్షమాపణ చెప్పాలని, మహిళలను కించపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మీ, మాజీ సర్పంచ్ సరెళ్ళ సరిత, ఉప్పలపాటి పావని తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్ పై దాడిని ఖండిస్తూ కలెక్టర్ వినతిపత్రం



**అయినవిల్లి, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పై దాడిని ఖండిస్తూ జిల్లా తహశీల్దార్ యూనియన్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దాడి చేసిన సదరు వ్యక్తికి మండలంలో ఏ విధమైన భూములు లేకపోయినప్పటికీ తరచూ కార్యాలయానికి వచ్చి విధులకు ఆటంకం కలిగించేవాడన్నారు కక్షపూరితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దోషిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేసారు. నాగలక్ష్మమ్మకు తహశీల్దార్లు అండగా ఉంటామని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ తక్షణం స్పందించడం పట్ల యూనియన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీ ఆర్ఎస్ ఏ, మరియు ఏపీ జేఏసీ అధ్యక్షుడు డి శ్రీనివాస్ జిల్లాలోని తహసీల్దార్లు, మరియు డిప్యూటీ తాసిల్దార్లు, పాల్గొన్నారు.

## తొత్తరమూడిలో సిసి రోడ్ కు ఎమ్మెల్యే భూమిపూజ



**అయినవిల్లి, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

మండలంలోని తొత్తరమూడి గ్రామంలో ఐదు లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కూటం ప్రభుత్వంతోనే సాధ్యమని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ విప్ శాసన మండల సభ్యుడు పి హరి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ముక్తేశ్వరం కూడలిలోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కత్తిరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విలక్షణ వ్యక్తిత్వం ఆయన సొంతం

## -నందమూరి వంశాభిమానుల ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** విలక్షణ వ్యక్తిత్వం, సేవాభావం కలిగి ఇటు రాజకీయాలలో అటు సినిమా రంగంలో మకుటం లేని మహారాజుగా నందమూరి బాలకృష్ణ వెలుగొందుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నందమూరి వంశాభిమానుల సంఘం గౌరవ అధ్యక్షులు గన్ని కృష్ణ అన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా నందమూరి వంశాభిమానుల సంఘం అధ్యక్షుడు గొర్రెల రమణ, బిక్కిన సాంబ ఆధ్వర్యంలో శ్రీరామనగర్ లో గన్ని నివాసం వద్ద వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి గన్ని కృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అభిమానులు, తెదేపా కుటుంబ సభ్యుల మధ్య జై బాలయ్య నినాదాల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వార్డుకు చెందిన షేక్ దావూద్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి కుటుంబానికి నెల సరిపడ నిత్యావసర వస్తువులను గన్ని కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ విశ్వ విఖ్యాత, నట సార్వభౌమ నందమూరి తారకరామారావు నట వారసునిగా చలనచిత్ర సీమలో అడుగుపెట్టి తనదైన శైలిలో రాణించి తెలుగు చలనచిత్ర రంగంలో అగ్రహీరోగా బాలకృష్ణ వెలుగొందుతున్నారని పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగానే కాకుండా సంఘ సేవాతత్పరుడిగా ఎంతో పేరు సంపాదించారని, తన తల్లి పేరిట బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని అన్నారు. రాజకీయాలలో అవినీతి మరక అంటుకోకుండా స్వచ్ఛమైన వ్యక్తిగా హీరోగా బాలయ్య చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. విభిన్నపాత్రలతో అలరించే బాలకృష్ణ రాబోయే రోజుల్లో అభిమానులను, తెలుగు ప్రేక్షకులను మరింత అలరించాలని ఆకాంక్షించారు. అఖండ -2 టీజర్ చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గన్ని కృష్ణ అల్లుడు ఎన్ఆర్ఐ చంద్రు సతీష్ మాట్లాడుతూ బాలకృష్ణ సినిమాలలోనే హీరో కాదని నిజ జీవితంలో కూడా ఆయన చేసే సేవా కార్యక్రమాల ద్వారా హీరోగా నిలుస్తూనే ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎంసెట్ ఫలితాలలో 13ర్యాంకును సాధించిన బాలయ్య అభిమాని కుమారుడు పవన్ తనయ్ ను గన్ని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శికాశి నవీన్ కుమార్,పార్టీ నాయకులు నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీనివాస్,వారాది హనుమంతరావు, కోరుమెల్లి విజయశేఖర్, జక్కంపూడి అర్జున్, సూరంపూడి శ్రీహరి, రామినేని మస్తాన్ చౌదరి, ఎస్.ఎ కరీం, బెజవాడ వెంకటస్వామి, పిన్నింటి రవిశంకర్, రొక్కం సత్యనారాయణ, కంచిపాటి గోవింద్, నల్లం ఆనంద్, మళ్ళ వెంకటరాజు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, వానపల్లి శ్రీనివాస్, సింహాద్రి సతీష్, పేరూరి అంజి, అప్పలరాజు, పైలా రాంబాబు, ఆడారి లక్ష్మీనారాయణ, నాగేంద్ర, జాలెం అన్వేష్, సావిత్రి, వీరమ్మ సత్యవేణి,పాలెపు సోమశేఖర్, బిజెపి ఆచారి, వారాది నాగబాబు, నందమూరి అభిమానులు గొర్రెల రమణ,బిక్కిన సాంబ, కెవి శ్రీనివాస్, గొర్రెల శివ, నవీన్ చౌదరి, కొత్తల బ్రహ్మాజీ, మట్టా భానుకుమార్, కొండబాబు, పి.నాగబాబు, బత్తిన రాజు, వీరమల్లు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో 30రోజుల్లో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగుపడాలి

## -పౌరుల సేవల ఫిర్యాదు ఫోన్ నంబర్ 08812-232101, 'పురమిత్ర' యాప్ ప్రతీ ఒక్కరికీ తెలియాలి



**ఏలూరు, జూన్, 10, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రానున్న 30 రోజుల్లో ఏలూరు నగరంలో పారిశుద్ధ్యం పూర్తి స్థాయిలో మెరుగుపడాలని, మార్పు నేటినుండి మొదలుకావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి ఎంతోమంది సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు, వాహనాలు ఉన్నప్పటికీ ఏలూరు నగరంలో ప్రతీ చోటా అపరిశుభ్రం కనిపించడం శోచనీయమని, ఇటువంటి పరిస్థితి తప్పనిసరిగా మారాలన్నారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి 30 రోజులు సమయం ఇస్తున్నానని, నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనపడకుండా సంపూర్ణ పారిశుద్ధ్యం స్పష్టంగా కనిపించాలని, 30 రోజులు అనంతరం పారిశుద్ధ్య విధుల ప్రగతిలో చివరి రెండు స్థానాలలో నిలిచిన వారిని తొలగించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో చెత్త ఎక్కువగా వచ్చే కళ్యాణమండపాలు, మార్కెట్లు, హెూటల్స్, రెస్టారెంట్లు, వాణిజ్య దుకాణాలు వాళ్ళు చెత్తను నగరపాలక సంస్థ వాహనాలకు అందించాలని, అలాకాకుండా రోడ్లపై వేసి అపరిశుభ్ర పరిస్థితులు కల్పించే వారికి నోటీసులు జారీచేయాలని, చెత్తను రోడ్లపై వేసే వారికి నోటీసులు జారీ చేసి, పెనాల్టీలు విధించాలన్నారు. ఇంటిలోని చెత్త, హెూటల్స్, కళ్యాణమండపాలు, వాణిజ్య సముదాయాలు, తదితర ప్రాంతాలలో చెత్తను రోడ్లపై వేసేవారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి వారికి పెనాల్టీ విధించాలని, ఈ విషయాన్నీ ప్రతీ వీధిలోనూ ప్రజలు తెలిసేలా బ్యానెర్లు ఏర్పాటుచేయాలన్నారు. సేకరించిన చెత్తను నివాస ప్రదేశాలలో కాక నగరానికి దూరంగా డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. నగరంలో వీధిదీపాలు వెలగడంలేదు, త్రాగునీరు రావడంలేదు, పారిశుద్ధ్యం సరిగా లేదని తనకు పలు ఫోన్ కాల్స్ వస్తున్నయని, పౌర సేవలపై ప్రజలు ఫిర్యాదు వ్యవస్థ ఏమైనా ఉందా అని మునిసిపల్ కమిషనర్ ని కలెక్టర్ ప్రశ్నించగా, 08812-232101 నెంబర్ తో ప్రత్యేక ఫిర్యాదు నమోదు విభాగాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. ఈ ఫోన్ నెంబర్ నగరంలోని ఏ ఒక్క పౌరుడికి తెలియదని, ఈ ఫోన్ వివరాలను నగరంలోని ప్రతీ కూడలిలోనూ, ప్రతీ వార్డ్ సచివాలయంలోనూ ప్రముఖంగా కనిపించేలా విస్తృత ప్రచారం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. నగరంలో రోజుకు రెండుసార్లు చెత్తను సుభ్రంచేయాలని, పారిశుద్ధ్య పరిస్థితులపై తాను ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలిస్తానని, విధులలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆస్థి, త్రాగునీటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లపై సమీక్షిస్తూ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలనీ, గత 5, 10 సంవత్సరాల నుండి పన్నులు చెల్లించని వారి వివరాలు సేకరించి, వారు పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ పన్నుల సొమ్ములో పరిపాలన ఖర్చులు పోగా, మిగిలిన సొమ్ములతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. నగరంలోని కృష్ణ కాలువలో ప్రజలు వ్యర్థాలు పడివేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విధానం, అమృత్-1, అమృత్ 2, పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, అదనపు కమీషనర్ చంద్రయ్య, డిప్యూటీ కమీషనర్ శివారెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సురేఖ, మునిసిపల్ ఇంజనీర్ జి. సురేంద్రబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, కార్యాలయ మేనేజర్ మూర్తి, రెవిన్యూ అధికారి నాగరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

# జిల్లాలో సోలార్ ప్యానల్ యూనిట్ల రిజిస్ట్రేషన్, స్థాపన ప్రక్రియను వేగవంతం.

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం: జూన్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** జిల్లాలో సోలార్ ప్యానల్ యూనిట్ల రిజిస్ట్రేషన్, స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలులో భాగంగా సోలార్ పానెల్ యూనిట్ల రిజిస్ట్రేషన్, స్థాపన ప్రగతిని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఈ పథకం అమలు మందకొడిగా సాగడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం విస్తృత స్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రంలోనే అనువుగా ఉన్న ఏకైక జిల్లా పశ్చిమగోదావరి జిల్లా అన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న జిల్లాలోనే ఈ పథకాన్ని అమలు చేయలేకపోతే రాష్ట్రంలో ఎక్కడ పెద్ద స్థాయిలో అమలు చేయలేరున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైన జిల్లాలో అమలు టాప్ రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అటువంటిది ప్రధాన మంత్రి సూర్యా ఘర్ యోజన పథకం జిల్లాలో నత్త నడకన నడుస్తుందన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి రాబోయే రెండు నెలలో రాష్ట్రంలో రెండు, మూడు స్థానాలకు చేరేలా కృషి చేయాలన్నారు. బ్యాంకు రుణం మంజూరులో ఎటువంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని బ్యాంక్ అధికారులును ఆదేశించారు. సోలార్ యూనిట్ల స్థాపన వల్ల కలిగే ప్రయోజనాలను విస్తృత స్థాయిలో ప్రజలలో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్ని సమీక్ష సమావేశాలు నిర్వహించిన, క్షేత్రస్థాయిలో కార్యాచరణ లేకపోతే ఏ పథకము విజయవంతం కాదన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం విజయవంతం అయ్యేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. మంజూరైన యూనిట్లు స్థాపనలో వెండార్స్ ఎటువంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. యూనిట్ల స్థాపనలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా విద్యుత్ శాఖాధికారి ఏ.రఘునాథ్ బాబు, డిఇలు, ఏఇలు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల,బాలికలు రక్షణ,విద్య, ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు



**ఏలూరు,జూన్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** మంగళవారం: రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక విద్యానగరు లోని శిశు గృహాన్ని సందర్శించారు. శిశు గృహంలోని బాల,బాలికల యొక్క ఆరోగ్య విషయాలను అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాల, బాలికల యొక్క రక్షణ, ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాల,బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,ఉన్నత శిఖరాలకు చేరేలా స్వంత బిడ్డల్లా చూసుకోవాలని ఆదేశించారు. రికార్డులు, సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శిశు గృహ మేనేజరు కె.భార్గవి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరి అమ్మవారికి 100 గ్రాముల వెండి అందజేత



**భీమవరం జూన్ 10, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠానికి దాతలు 100 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. మంగళవారం భీమవరం మెంటేవారి తోటకు చెందిన ఏలూరి శ్రీనివాస్, కళ్యాణి దంపతులు 100 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. వెండి పీఠానికి దాతలందిస్తున్న సహకారానికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే అంజిబాబు


## -ఎమ్మెల్యే అంజిబాబును వీరవాసరం మండల టిడిపి కమిటీ



**భీమవరం జూన్ 10, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వీరవాసరం మండల టిడిపి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అంజిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి కూటమి ప్రభుత్వం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. వీరవాసరం మండల టిడిపి కమిటీ అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యరకరాజు గోపాలకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి మేక వెంకట సుబ్బారావు, బండి నాగలక్ష్మి, బయనపాలెం సత్యనారాయణ, కార్యదర్శులు దుసనపూడి వెంకటేశ్వరరావు, నేపాల మల్లేశ్వరరావులు ఎమ్మెల్యే అంజిబాబును కలిసి సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.

# రాయలంలో అభివృద్ధి పనులు ప్రారంభం

## - పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి



**భీమవరం జూన్ 10, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం లో అన్ని గ్రామాలను మోడరన్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రూ 19 లక్షలతో రాయలం పంచాయతీ కార్యాలయం, రూ 34 లక్షలతో సీసీ డ్రెయిన్ లను ప్రారంభించామని అన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి అంటేనే కనిపించలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని వారు అన్నారు. భీమవరం నియోజక వర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, రానున్న రోజుల్లో భీమవరం నియోజకవర్గం ఆదర్శ నియోజక వర్గంగా చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో రాయలం గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అమరావతిపై విష ప్రచారం దారుణం .. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ



**భీమవరం జూన్ 10, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** అమరావతి దేవతల రాజధాని మహిళలను ప్రజలను కించపరుస్తూ అమరావతి వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించడం దారుణమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో మంగళవారం ఓ న్యూస్ పేపర్లను తగలబెట్టారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అమరావతి రాజధాని మహిళలు ప్రజలను కించపరుస్తూ అసభ్యకరంగా అమరావతి వేశ్యల రాజధానిగా ఓ టీవీలో మాట్లాడిన వైసీపీ జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడించిన కొమ్మినేని శ్రీనివాస్, యాజమాన్యంపై చర్యలు తప్పవని అన్నారు. అమరావతి ప్రాంతపై మితిమీరిన విద్వేషంతో ఆ పార్టీ నాయకులు సైకోలుగా మారి దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా వైసీపీ వారికి బుద్ధి రాలేదని అన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ అమరావతి రాజధానిపై విషప్రచారం తగదన్నారు. అమరావతి ప్రాంతాన్ని అక్కడి మహిళలను ప్రజలను అవమానపరిచేలా జగన్ మాట్లాడించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.


# నగరాభివృద్ధే మా ధ్యేయం ప్రజా సంక్షేమమే లక్ష్యం

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్-45వ డివిజన్‌లో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**రాజమహేంద్రవరం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** నగరాభివృద్ధి తమ ధ్యేయమని, ప్రజా సంక్షేమం తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 45వ డివిజన్‌లోని ఎంఎస్ఆర్ లే అవుట్, అలాగే ఇందిరా నగర్‌లో సుమారు రూ. 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్సీ సోము వీర్రాజు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ కాంట్రాక్టర్ కుందుల సతీష్ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. 45వ డివిజన్‌లో ఎక్కువగా బలహీన వర్గాల వారు నివాసం ఉంటారని, అటువంటి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితేనే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. నగర శివారు ప్రాంతంమైన క్వారీ ఏరియాలోనే ఎక్కువగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే తాము సుమారు రూ. 250 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. అయితే గత ఐదేళ్లు వైకాపా వారు అభివృద్ధి చేయకుండా ఏం చేశారని ప్రశ్నించారు. గతం ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా వారు క్వారీ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఎవరికి ఏం అవసరమో తెలుసుకుని దాని ప్రకారంమే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పార్కులు అభివృద్ధి చేస్తున్నామని, గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణం చేస్తున్నామని, స్టేడియం అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ నెల 12వ తేదీకి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకోబోతోందన్నారు. ఆ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి జరుగుతోందన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి



**టి.నరసాపురం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేకరి):** రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) మండల కార్యదర్శి తాడిగడప జయరాజు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేసి తహశీల్దార్ టి సాయి బాబా కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలో రిజిస్ట్రేషన్లు అమలు చేయాలని అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఫీజులు లేని నాణ్యమైన విద్య అందించాలని, కేరళ నమూనాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వారి కూలీ 700రూపాయిలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, పులి సత్యనారాయణ, చమట పాము బాలశౌరి, కె రాజు, కొమ్మంటి వెంకటేశ్వరరావు, పోలగాని సత్య నారాయణ, ఉప్పులూరి యుగంధర్, శిలారపు మద్ది రాముడు, పొదిలి సుందరం తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో యోగేంద్ర కార్యక్రమం



**జంగారెడ్డిగూడెం, జూన్ 10(తెలుగు రాష్ట్రం విలేకరి):** గురవాయిగూడెం గ్రామంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మెరుగైన జీవన విధానం ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగ ప్రాముఖ్యతను వివరించి యాగాసనాల పట్ల ఆసక్తి కలిగించేలా ఈ కార్యక్రమలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి పి దాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో శ్రీమతి ఎంవి రమణ, డి.ఎస్.పి రవీంద్ర, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎండిఓ, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులు దిగి స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల హనుమాన్ నామస్మరణతో ఆలయం మారం రోగింది. భక్తులు ఆలయం వద్ద గల మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు దాహార్తి తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానములకు వివిధ చావలరూపణ ద్వారా రూ 2,11,364/-లు సమకూరినది. సుమారు 1800 మంది భక్తులకు స్వామివారి నిత్య అన్నదాన సత్రం నందు అన్న ప్రసాద వితరణ చేశారని దేవస్థాన కార్యనిర్వహణ అధికారిని ఆర్వి చందన తెలిపారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



**కళ్యాణదుర్గం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తనాలు టీడీపీ మండల నాయకులు పాలబండ్ల సురేంద్ర ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎం. జనార్ధన్, రాయల తిమ్మన్న, బీజేపీ నాయకులు ఆంజనేయులు, ఆయకట్టు ఉప సర్పంచ్ నరసయ్య గౌడ్, పాలబండ్ల లోకేష్, ప్రకాష్ చారి, మాజీ ఎంపీటీసీ హనుమంతు, అమర ధనుంజయ, జీ. శివన్న శివ యాదవ్, బీజేపీ నాయకులు ఆంజనేయులు, రేషన్ డీలర్ పొన్నం నవీన్, అమర లింగారెడ్డి, మామదురు బడప్ప, వై. రామన్న, ఈరన్న, ఉమాపతి, నరసింహ రెడ్డి, సన్నలింగప్ప, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పి.అల్తాఫ్ బాబ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సినీ, సేవారంగాల ద్వారా ప్రజలకు చేరువైన బాలయ్య

**- అఖండ -2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ -**

**బైపాస్ రోడ్డులో నందమూరి బాలకృష్ణ బస్టాండ్ పునః ప్రారంభం**






**రాజమహేంద్రవరం, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** సినీ హీరోగా ప్రేక్షకులను అలరిస్తున్న నందమూరి బాలకృష్ణ బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా, ప్రజాప్రతినిధిగాను ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు నిధులతో పునర్నిర్మించిన బైపాస్ రోడ్డులోని నందమూరి బస్ షెల్టర్ ను హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటులు బాలయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా తదితర పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గుడా మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సూచన మేరకు ఈ బస్ షెల్టర్ ను తీర్చిదిద్దామని చెప్పారు. స్థానిక 6వ వార్డుకు చెందిన టీడీపీ నగర ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో బాగు చేయించినట్లు ఆయన తెలిపారు. బాలకృష్ణ నటుడిగా ఎన్నో విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారని, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మరోవైపు హిందూపురం శాసనసభ్యునిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. అఖండ-2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోందని, బాలయ్యబాబు నటన నెక్స్ట్ లెవెల్ లో ఉందని ఆయన చెప్పారు. అఖండ-1 పెద్ద హిట్టయ్యిందని, అఖండ-2 అంతకుమించి ఉంటుందని టీజర్ ద్వారా శాంపిల్ చూపించారని ఆయన అన్నారు. బాలకృష్ణ భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి సినిమాల్లో నటించి అలరించాలని, ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డిఐపిఆర్వోగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, జూన్ 10(తెలుగు రాష్ట్రం విలేకరి):** సమాచార పౌర సంబంధాల అధికారి గా అటు ప్రభుత్వ శాఖలతో, ప్రజా ప్రతినిధులు, మీడియా వారితో సమన్వయం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. జిల్లాకి బదలీపై వచ్చిన సందర్భంగా కలెక్టర్ అభినందలు తెలియ జేశారు. తూర్పు గోదావరి జిల్లా - జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా అమలాపురం నుంచి బదలీపై వచ్చిన కె. లక్ష్మీ నారాయణ, కలెక్టర్ పి ప్రశాంతి స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ నారాయణ 2020 జనవరిలో ఏపీపిఎస్సి ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో తొలిసారి భాధ్యతలు స్వీకరించారు. లక్ష్మి నారాయణది నెల్లూరు జిల్లా కావలి, తొలిసారి కాకినాడలో ఉప సమాచార కార్యనిర్వహక ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టి, తదుపరి జిల్లాల పునర్విభజన సమయంలో అమలాపురం బదలీపై జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరంకు బదలీపై వచ్చారు. లక్ష్మీ నారాయణకు అభినందనలు తెలియ చేసిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి, బదలీపై వెళుతున్న డీఐ పీఆర్వో సిహెచ్ శ్రీనివాస్, ఇన్చార్జి సహాయ సంచాలకులు ఎమ్. లక్ష్మణా చార్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.


# మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన



**జీలుగుమిల్లి, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** రాచన్నగూడెం పంచాయతీలో ఉన్న జిల్లెల్లగూడెం గిరిజన గ్రామాన్ని మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ గ్రామస్తుల కోరిక మేరకు ఆర్.డబ్ల్యు. ఎస్ ఆధ్వర్యలో జల జీవన్ మిషన్ లో భాగంగా గ్రామానికి 29.7 లక్షల వ్యయం తో నూతన మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకు స్థాపన చేసి, కొబ్బరి కాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు నేరుగా గ్రామస్తుల నుండి తెలుసుకున్నారు. గ్రామంలో 20ఏళ్ల నుండి రామాలయం నిర్మాణానికి నోచుకోవడం లేదని నూతన ఆలయ నిర్మాణం చేపట్టెందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే ను సహకారం కోరగా స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రామస్తుల కోరిక మేరకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జల జీవన్ మిషన్ లో భాగంగా నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తవగానే ప్రతి ఇంటికి కులాయి కలక్షన్ ఏర్పాటు చేస్తారని అన్నారు. ఏ గ్రామంలో కూడా ప్రజలు మంచినీటి ఎద్దడి లేకుండా త్రాగు నీటి కి లోటు లేకుండా చూడటమే ఎన్డిఏ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు సమస్యలు తీర్చలంటే అది ఒక కూటమి ప్రభుత్వం కే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, రాచన్నగూడెం సర్పంచ్ సున్నం వరలక్ష్మి, కూటమి నాయకులు కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బండారు అనిల్, గుజ్జు ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆటో మోటార్ కార్మికులకు సంవత్సరానికి 15 వేల ఇవ్వాలి

**- ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏవి రమణ డిమాండ్**





**జంగారెడ్డిగూడెం, జూన్ 10(తెలుగురాష్ట్రం విలేకరి):** ఓటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఏపీ ప్రగతిశీల ఆటోమోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈరోజు జంగారెడ్డిగూడెంలో బుట్టాయిగూడెం సెంటర్ మసీదు సెంటర్ బస్టాండ్ సెంటర్ మదర్ తెరిసా ఆస్పత్రి సెంటర్ తదితర ఆటో స్టాండ్ ప్రాంతాలలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఆటో మోటార్ కార్మికులకు డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ కు ఏడాదికి ఇస్తామన్న 15 వేల ఏమయ్యాయి అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం తెచ్చిన పెనాల్టీ జీవో 21 ని రద్దు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన టిడిపి ప్రభుత్వం జీవ రద్దు చేయడానికి ఎందుకు తాత్సార్యం చేస్తుందని అన్నారు. ఆటోమోటివ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గిస్తామని, హామీలను ఏడాది గడిచిన అమలు చేయకపోవడం చేయకపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. తాను మారిన మనిషిని అని చెప్పిన చంద్రబాబు తాను మారలేదని మరొకసారి నిరూపించుకున్నారని గుర్తు చేశారు. ఓట్లకు ముందు వాడ మల్లన్న, ఎన్నికలు అయిపోయాక బోడి మల్లన్న అన్న సందంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అలాగే సంవత్సరకాలంలో ఓటమి ప్రభుత్వం 1,50,000 కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, కానీ సంక్షేమం పథకాలను అమలు చేయడం లేదని దియబెట్టారు అప్పులు చేసిన సొమ్ము కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికుల పిల్లలకు తల్లికి వందనం రావడం లేదని కుటుంబంలోని మహిళలకు మహాలక్ష్మి పథకం అందడం లేదన్నారు. కనీసం ఆటో కార్మికులకు ఇవ్వాల్సిన ఏడాదికి 15 వేల కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. కోటలో ప్రభుత్వం మోసకారి విధానాలను నిరసిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# విఘ్నేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత



**పెడన, జూన్ 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కృత్తివెన్ను మండలం యండపల్లి పంచాయతీ గాంధీనగరం గ్రామంలో శ్రీ అభయసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఘనంగా కాగిత కృష్ణ ప్రసాద్ ని సత్కరించారు. అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.

# ఆర్‌సీబీ ఫర్ సేల్..

## రూ.17 వేల కోట్ల డీల్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారిగా టైటిల్‌ను గెలుచుకున్న కొద్ది రోజులకే, ఈ జట్టు అమ్మకానికి సిద్ధమవుతోందనే వార్తలు క్రీడా వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఆర్‌సీబీ ప్రస్తుత యజమాని, బ్రిటిష్ లిక్కర్ దిగ్గజం డియాజియో తన వాటాను పూర్తిగా లేదా పాక్షికంగా విక్రయించాలని చూస్తున్నట్లు బ్లూమ్ బెర్గ్ నివేదించింది. ఈ డీల్ విలువ సుమారు 2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 16,834 కోట్లు) వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.



### అమ్మకానికి కారణాలు..

ప్రీమియం బ్రాండ్ విలువ: ఆర్‌సీబీ ఐపీఎల్ టైటిల్ గెలుచుకోవడం ద్వారా దాని బ్రాండ్ విలువ అమాంతం పెరిగింది. ఈ సమయంలో ఫ్రాంచైజీని విక్రయించడం ద్వారా గరిష్ట లాభాలను పొందాలని డియాజియో యోచిస్తున్నట్లు సమాచారం.

### ప్రభుత్వ నియంత్రణలు

భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఐపీఎల్‌లో మద్యం, పొగాకు బ్రాండ్‌ల ప్రత్యక్ష, పరోక్ష ప్రకటనలపై నిషేధం విధించాలని ఒత్తిడి చేస్తోంది. డియాజియో ప్రధాన వ్యాపారం మద్యం కావడంతో, ఈ నియంత్రణలు వారి వ్యాపారానికి అడ్డంకిగా మారనున్నాయి.

గ్లోబల్ వ్యాపార వ్యూహం: ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారాన్ని సరళీకృతం చేసుకునే దిశగా డియాజియో ప్రయత్నిస్తోంది. అమెరికాలో మద్యం అమ్మకాలు తగ్గడం, సుంకాలు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న డియాజియో, ఆర్‌సీబీని అమ్మడం ద్వారా తమ ప్రధాన వ్యాపారంపై దృష్టి పెట్టడానికి నిధులు సేకరించాలనుకుంటోంది.

### ట్రాజిక్ సంఘటన:

ఆర్‌సీబీ టైటిల్ విజయోత్సవ ర్యాలీలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది అభిమానులు మరణించిన ఘటన ఫ్రాంచైజీపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఈ సంఘటన కూడా విక్రయానికి ఒక కారణమై ఉండవచ్చని కొందరు విశ్లేషిస్తున్నారు.

### డీల్‌పై స్పందన:

ఆర్‌సీబీ అమ్మకం వార్తలు వెలువడగానే, డియాజియో భారత అనుబంధ సంస్థ యునైటెడ్ స్పిరిట్స్ షేర్ల ధరలు మంగళవారం (జూన్ 10) ఉదయం 3.3% వరకు పెరిగాయి. అయితే, ఈ అమ్మకంపై డియాజియో లేదా యునైటెడ్ స్పిరిట్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం చర్చలు ప్రారంభ దశలో ఉన్నాయని, తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదని బ్లూమ్ బెర్గ్ నివేదించింది. డియాజియో ఫ్రాంచైజీని అమ్ముకోవాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవచ్చు కూడా.

### ఆర్‌సీబీ ప్రస్థానం..

ఐపీఎల్ ప్రారంభ జట్లలో ఆర్‌సీబీ ఒకటి. మొదట కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ అధినేత విజయ్ మాల్యా ఈ జట్టును కొనుగోలు చేశారు. మాల్యా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోవడంతో, అతని స్పిరిట్స్ వ్యాపారాన్ని డియాజియో కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌సీబీ యాజమాన్యాన్ని పొందింది. విరాట్ కోహ్లీ వంటి ప్రపంచ స్థాయి స్టార్‌లు ఉండటం, భారీ అభిమాన గణం ఉండటం వల్ల ఆర్‌సీబీ ఎల్లప్పుడూ ఐపీఎల్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఏడాది తొలి టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా ఆర్‌సీబీ బ్రాండ్ విలువ మరింత పెరిగింది.

ఈ అమ్మకం ఇండియన్ స్పోర్ట్స్ చరిత్రలోనే అతిపెద్ద డీల్‌లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఆర్‌సీబీ కొత్త యజమానుల కింద ఎలాంటి ప్రయాణం చేస్తుందో వేచి చూడాలి.

# బ్యాట్ విరిగి ఏకంగా బౌలర్‌కే తగిలిందిగా..

తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. చెపాక్ సూపర్ గిల్లీస్, నెల్లై రాయల్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చెపాక్ ఓపెనర్ కే ఆషిక్ బ్యాటింగ్ చేస్తుండగా, అతని బ్యాట్ రెండు ముక్కలైంది. విరిగిన బ్యాట్ ముక్క బౌలర్‌కు తగిలినా, అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



### అసలేం జరిగిందంటే..

జూన్ 9న కోయంబత్తూరులోని %వాచీ=% కాలేజ్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో, చెపాక్ సూపర్ గిల్లీస్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో నెల్లై రాయల్ కింగ్స్ బౌలర్ ఇమాన్యుయేల్ చెరియన్ బౌలింగ్ చేస్తుండగా, ఆషిక్ భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. బంతిని బలంగా కొట్టిన క్రమంలో, ఆషిక్ బ్యాట్ ఒక్కసారిగా మధ్యలో విరిగిపోయింది.

విరిగిన బ్యాట్ ముక్క నేరుగా బౌలర్ ఇమాన్యుయేల్ చెరియన్ వైపు దూసుకువచ్చింది. బంతిని ఫాలో-త్రూ చేస్తున్న చెరియన్ కాలుకు అది తగిలింది. అయితే, బౌలర్‌కు తీవ్రమైన గాయాలు కాలేదు. అదృష్టవశాత్తూ, విరిగిన బ్యాట్ ముక్క వేగంగా దూసుకువచ్చినప్పటికీ, చెరియన్ స్వల్పంగా గాయపడ్డాడు. ఈ ఘటనతో మైదానంలో కొంత క్షణం ఉత్కంఠ నెలకొంది. కెమెరా మొదట బంతిని అనుసరించినప్పటికీ, రీప్లేలో బ్యాట్ ముక్క బౌలర్ వైపు వెళ్ళడం స్పష్టంగా కనిపించింది.

### ఆషిక్ అద్భుత ఇన్నింగ్స్..

బ్యాట్ విరిగినప్పటికీ, ఆషిక్ ఏమాత్రం ప్రభావితం కాలేదు. అతను తన అద్భుతమైన బ్యాటింగ్‌ను కొనసాగించి, కేవలం 38 బంతుల్లో 54 పరుగులు చేసి, చెపాక్ సూపర్ గిల్లీస్‌కు బలమైన పునాది వేశాడు. ఆషిక్, కెప్టెన్ బాబా అపరాజిత్ (41), విజయ్ శంకర్ (నాటౌట్ 47), స్వప్నిల్ సింగ్ (45) రాణించడంతో, చెపాక్ సూపర్ గిల్లీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరును సాధించింది.

అనంతరం, 213 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో నెల్లై రాయల్ కింగ్స్ 171 పరుగులు మాత్రమే చేసి 41 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో కే ఆషిక్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా అతని బ్యాట్ విరిగిన క్షణం క్రికెట్ అభిమానులందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సంఘటన %టచీూా% 2025లో ఒక విచిత్రమైన, గుర్తుండిపోయే క్షణంగా నిలిచింది.

# రిటైర్మెంట్లతో షాకిస్తోన్న ఐపీఎల్ ప్లేయర్లు..

## ఇప్పటికే లిస్ట్‌లో చేరిన 7 ఫ్రాంచైజీల ప్లేయర్లు



ఐపీఎల్ 2025 లో ఆర్‌సీబీ కొత్త ఛాంపియన్‌గా అవతరించింది. 18 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. కానీ, టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రిటైర్మెంట్ ట్రెండ్ మాత్రం ఆగడం లేదు. ఒకరి తర్వాత ఒకరు ఆటగాళు ్ళ తమ క్రికెట్ రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారు. MI-RCB, SRH-PBKS సహా ఈ 6గురు ఫ్రాంచైజీల ఆటగాళ్లు అకస్మాత్తుగా క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.

### 1. రోహిత్ శర్మ

రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో అతని బ్యాట్ బాగా రాణించలేకపోయింది. అతను 15 మ్యాచ్‌ల్లో 29.85 సగటుతో 418 పరుగులు మాత్రమే చేశాడు. కానీ, అతను తన అభిమానులకు భారీ షాక్ ఇచ్చాడు. రోహిత్ శర్మ మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు, అతను గత సంవత్సరం టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.

### 2. విరాట్ కోహ్లీ

ఈ జాబితాలో రెండవ పేరు విరాట్ కోహ్లీ, అతను చాలా కాలంగా RCB తరపున ఆడుతున్నాడు. IPLలో ట్రోఫీ గెలవాలనే అతని కల నెరవేరింది. ఆ తర్వాత కోహ్లీ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ, టీ20 తర్వాత, అతను టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్ కావడం ద్వారా అభిమానులను ఆశ్చర్యపరిచాడు. మే 12న కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు అభిమానులు విరాట్ వన్డే క్రికెట్‌లో మాత్రమే ఆడటం చూడవచ్చు.

# లేడీ అంపైర్‌తో వాగ్వాదం..

## అశ్విన్‌కు భారీ షాకిచ్చిన మ్యాచ్ రిఫరీ..



మ్యాచ్ అనంతరం జరిగిన విచారణలో అశ్విన్ తనపై విధించిన జరిమానాను అంగీకరించినట్లు TNPL అధికారులు తెలిపారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ 11 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 18 పరుగులు చేశాడు. అతని వికెట్ పడిన తర్వాత దిండిగల్ డ్రాగన్స్ బ్యాటింగ్ కూలిపోయింది.

తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో వివాదాస్పద ఎల్బీడబ్ల్యూ నిర్ణయంపై అంపైర్‌తో తీవ్రంగా వాగ్వాదానికి దిగిన టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు భారీ జరిమానా విధించారు. మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత విధిస్తూ మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. అంపైర్ల నిర్ణయంపై అసమ్మతి వ్యక్తం చేసినందుకు 10 శాతం, పరికరాలను (బ్యాట్, గ్లోవ్స్) దుర్వినియోగం చేసినందుకు 20 శాతం చొప్పున ఈ జరిమానా విధించినట్లు TNPL అధికారులు తెలిపారు.

### అసలేం జరిగిందంటే?

తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో దిండిగల్ డ్రాగన్స్ తరపున ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్, ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిళన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో సాయి కిషోర్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడబోయి బంతిని మిస్ అయ్యాడు. బంతి అతని ప్యాడ్స్‌కు తగలడంతో తిరుప్పూర్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. ఆన్-ఫీల్డ్ అంపైర్ క్రితికా అశ్విన్‌ను ఔట్‌గా ప్రకటించారు.

అయితే, ఈ నిర్ణయంపై అశ్విన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. బంతి లెగ్ స్టంప్ బయట పిచ్ అయిందని, అది ఔట్ కాదని అంపైర్‌తో వాదించాడు. కానీ, దిండిగల్ డ్రాగన్స్‌కు అప్పటికే రెండు %ణ=ా% (డిసిషన్ రివ్యూ సిస్టమ్) అవకాశాలు (వైడ్ బాల్స్ కోసం) అయిపోవడంతో, అశ్విన్ తన నిర్ణయాన్ని సవాలు చేయలేకపోయాడు.

అంపైర్ తన వాదనను పట్టించుకోకపోవడంతో అశ్విన్ ఆగ్రహంతో ఊగిపోయాడు. బ్యాట్‌ను తన ప్యాడ్స్‌కు గట్టిగా కొట్టుకుంటూ, అనంతరం గ్లోవ్స్‌ను విసిరేస్తూ పెవిలియన్ వైపు వెళ్ళాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై నెటిజన్లు మిశ్రమంగా స్పందించారు. కొందరు అశ్విన్ నిర్ణయాన్ని సమర్థించగా, మరికొందరు అతని ప్రవర్తనను తప్పుబట్టారు. ఒక సీనియర్ ఆటగాడిగా ఇలా ప్రవర్తించడం సరికాదని విమర్శించారు.

మ్యాచ్ అనంతరం జరిగిన విచారణలో అశ్విన్ తనపై విధించిన జరిమానాను అంగీకరించినట్లు TNPL అధికారులు తెలిపారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ 11 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 18 పరుగులు చేశాడు. అతని వికెట్ పడిన తర్వాత దిండిగల్ డ్రాగన్స్ బ్యాటింగ్ కూలిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన దిండిగల్ 93 పరుగులకే ఆలౌట్ కాగా, తిరుప్పూర్ తమిళన్స్ తొమ్మిది వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# క్యాన్సర్ బాధితుల మధ్య బాలకృష్ణ బర్త్‌డే వేడుకలు







క్యాన్సర్ బాధితుల మధ్య బర్త్‌డే జరుపుకుంటున్న బాలకృష్ణనటసింహం 65వ పుట్టినరోజు వేడుకలు: సంచలన వ్యాఖ్యలు! నటసింహం, హిందూపురం ఎమ్మెల్యే %చీుఅుఎబతీఱ దీుశ్రీుఎతీఅంప్త్రఱు% ఈ రోజు తన 65వ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా వంటి విదేశాల్లో కూడా 'బాలయ్య బాబు' పుట్టినరోజు వేడుకల సందడి మొదలైంది. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకుల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా టాలీవుడ్ నటీనటులు, దర్శకులు, అభిమానులు, రాజకీయ నాయకులు భారీ స్థాయిలో జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా బాలకృష్ణ హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా తనదైన శైలిలో స్పందిస్తూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుంచి వారసత్వంగా నటనను మాత్రమే కాదు, సేవా గుణాన్ని కూడా అందుకున్నారని బాలకృష్ణ నిరూపించుకుంటున్నారు. ముఖ్యంగా తన తల్లి కోరిక మేరకు స్థాపించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం అందజేస్తూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటున్నారు. ఈ రోజు బాలకృష్ణ పుట్టినరోజు కావడంతో హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌ని సందర్శించి, తన 65వ జన్మదిన వేడుకలను క్యాన్సర్ బాధితుల మధ్య జరుపుకోవడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం.బసవతారకం ఆసుపత్రిలో బాలయ్య పుట్టినరోజు వేడుకలు: అభిమానుల సందడిబాలకృష్ణ జన్మదినం సందర్భంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఆవరణంలో ఉన్న తల్లిదండ్రులు నందమూరి తారక రామారావు, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బాలకృష్ణ. క్యాన్సర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసిన బాలకృష్ణ.. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పుట్టిన రోజు సందర్భంగా బాలకృష్ణకి విశేష చెప్పేందుకు బసవతారకం ఆసుపత్రికి అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పలు సంచలన విషయాలను తెలిపారు. ముఖ్యంగా తన తల్లిదండ్రుల కోరికను ఈ రోజున గుర్తు చేసుకున్నారు."నాకు పొగరు ఉంది": సంచలన వ్యాఖ్యలు, పద్మభూషణ్ అవార్డుపై స్పందన"అందరూ తనకు పొగరు ఉందని అనుకుంటారు. అవును అందరూ అనుకునేది నిజమే, నాకు పొగరు ఉంది. అది కూడా నన్ను చూసుకుంటే నాకు పొగరు" అని బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎందుకంటే నేను ముందు నన్ను ప్రేమించుకుంటా. తర్వాతనే అందరూ" అని ఆయన వివరించారు. ఈ వ్యాఖ్యలు బాలకృష్ణలోని సూటిదనాన్ని, బోల్డ్‌నెస్‌ను మరోసారి బయటపెట్టాయి. ఆయన అభిమానులు ఈ వ్యాఖ్యలను స్వాగతించగా, కొందరు ఆశ్చర్యపోయారు. తనకు బిరుదులు అలంకారం కావని, ఆ బిరుదులకే తాను అలంకారం అని బాలకృష్ణ అన్నారు. తనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మభూషణ్ అవార్డు గురించి మాట్లాడుతూ, ఈ అవార్డు తాను చేసిన సేవలకు దక్కిందని ఆయన అన్నారు. తాను చేసే సేవలకు గుర్తింపు లభించడం తనకు సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా, బాలకృష్ణ హిందూ ధర్మం గురించి కూడా మాట్లాడారు. "ఎవరికైనా సరే మన శరీరం మన అదుపు ఆజ్ఞలో ఉండాలి. ఆ గుణం హిందూ ధర్మంలో ఉంది" అని బాలకృష్ణ అన్నారు. "అంతేకాదు, హిందూయిజంలో మరొక గొప్పతనం అందరూ బాగుండాలని కోరుకోవడం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు బాలకృష్ణలోని ఆధ్యాత్మిక చింతనను, సనాతన ధర్మంపై ఆయనకున్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయి. తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు ఉండాలని ఆయన కోరారు.


ప్రియాంక మోహన్

# 'తమ్ముడు'రిలీజ్ డేట్ ఫిక్స్



శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ 'తమ్ముడు'. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్‌గా, ఎంటర్‌టైనింగ్ వీడియోతో తెలిపారు. ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వస్తిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి' అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. ఓ మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందని మేకర్స్ చెప్పారు.

# భగత్ సింగ్ బరిలోకి...ఇక దబిడి దిబిడే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చకాచకా పెండింగ్ షుటింగ్ లు పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హరిహరవీరమలు చిత్రీకరణ పూర్తవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. భగత్ సింగ్ బరిలోకి...ఇక దబిడి దిబిడే! పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చకాచకా పెండింగ్ షుటింగ్ లు పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హరిహరవీరమల్లుచిత్రీకరణ పూర్తవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. రీజెంట్ గా ఓజీ షుటింగ్ కూడా పూర్తిచేసారు. ఓజీకి సంబంధించి పవన్ డబ్బింగ్ పనులకు హాజరవ్వాల్సి ఉంది. ఈనేప థ్యంలోనే జూన్ రెండో వారం నుంచి ఉస్తాద్ భగత్ సింగ్‌షుటింగ్ కూడా పున ప్రారంభమతుందని దర్శ కుడు హరీష్ శంకర్ ప్రకటించారు. తాజాగా రెండో వారంలోకి ఎంటర్ అయిన నేపథ్యంలో మగళవారం హైదరాబాద్‌లో అధికారికంగా షుటింగ్ ప్రారంభమైంది. అల్యూమినయం ఫ్యాక్టరీలో చిత్రీకరణ ఆరంభించారు. తాజా షెడ్యూల్ దాదాపు నెల రోజు ల పాటు ఉంటుందని సమాచారం. ఈ షెడ్యూల్ లోనే పవన్ కళ్యాణ్ పై చిత్రీకరించాల్సిన కీలక సన్ని వేశాలన్నింటి పూర్తి చేసే దిశగా హరీష్ శంకర్ కదలుతున్నారు. పవన్ పొలిటికల్ బిజీ షెడ్యూల్ తెలుసు కాబట్టి పవన్ జాయిన్ అయిన నాటి నుంచి ఆయనపైనే షుటింగ్ ఉంటుంది. పవన్ పై సోలో సన్నివేశాలు..కాంబినేషన్ సన్నివేశాలను..యాక్షన్ సన్నివేశాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఆయన పోర్షన్ పూర్తి చేయనున్నారు. ఈ సినిమా షుటింగ్ మొత్తం రెండు నెలల్లో పూర్తి చేయాల న్నది హరీష్ ప్లాన్. దానికి తగ్గ ప్రణాళిక వేసుకుని హరీష్ ముందుకు కదులుతున్నాడు. పవన్ వేగం చూస్తుంటే ఇదే ఏడాది ఉస్తాద్ భగత్ సింగ్ కూడా రిలీజ్ అయ్యేలా ఉంది. వీరమల్లు రేపోమాపో రిలీజ్ అయిపోతుంది. అటుపై ఓజీ సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుంది. ఉస్తాద్ భగత్ సింగ్ విషయంలో అన్ని అనుకున్నట్లు పూర్తయితే డిసెంబర్ లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మూడు ప్రాజెక్ట్ లు బాగా ఆలస్యమైనవే కాబట్టి అభిమానులు ఒకే ఏడాది ట్రిపుల్ ట్రీట్ ఆస్వాదించొచ్చు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339